మార్పు కోసం...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 267 31 ఆదివారం, మార్చి 2024 పేజీలు: 4/వెల రూ5/-



విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి

కేంద్రాలుగా

నడుపబడుతున్న

మరో ఉదయం

(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంప్రదించండి

సెల్:6305539214


## ఉమ్మడి జిల్లాలో నేడు కెసిఆర్ పర్యటన

### భారీగా ఏర్పాట్లు చేస్తున్న బిఆర్ఎస్ నేతలు

**నల్గొండ,మార్చి30(మరో ఉదయం):**

రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు అడుగంటిన వేళ.. చాలా చోట్ల పొట్ట దశకు వచ్చిన పొలాలు ఎండిపోతున్నాయి. దీంతో రైతన్నల దిగులును తగ్గించి వారిలో భరోసా నింపడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం నుంచి ఆయన ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా పర్యటించనున్నారు. కెసిఆర్ పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు చేశారు. కెసిఆర్ వెంట భారీగా వచ్చేందుకు వీలుగా కార్యకర్తలను తరలించనున్నారు. ఎక్కడికక్కడే కార్యకర్తలను సమీకరించాలని నిర్ణయించారు. పర్యటలనో భాగంగా కెసిఆర్ నేరుగా రైతుల వద్దకు వెళ్లి, వారి బాధలు అడిగి తెలుసుకోనున్నారు. ఈ క్రమంలో ఆయన రైతులకు భరోసా, ధైర్యం కల్పించ నున్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటనలో కేసీఆర్ సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించి, పంట పొలాలను పరిశీలించనున్నారు. ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిన పొలాలను పరిశీలించ నున్నారు. 11:30కు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, అర్వపల్లి, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 1 గంటలకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1:30 వరకు సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు క్యాంపు ఆఫీసులోనే భోజనం చేస్తారు. 3 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30కు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి తిరిగి ఎర్రవెల్లికి బయల్దేరతారు. రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించి రాత్రి 9 గంటలకు ఫాంహౌజ్ చేరుకుంటారు.

## రేవంత్ వసూళ్ల ఆరోపణలు

### బంజారాహిల్స్‌లో కెటిఆర్‌పై క్రిమినల్ కేసు

**హైదరాబాద్,మార్చి30(మరో ఉదయం):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. సీఎం రేవంత్ రెడ్డి రూ. 2500 కోట్లు వసూలు చేసి కాంగ్రెస్ పెద్దలకు పంపారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ పోలీసులకు కాంగ్రెస్ నేత బత్తిన శ్రీనివాస్ రావు ఫిర్యాదు చేశారు. అయితే హనుమకొండ పోలీసులు ఆ కేసును బంజారా హిల్స్ స్టేషన్‌కు అక్కడి పోలీసులు బదిలీ చేశారు. కేటీఆర్‌పై బంజారాహిల్స్ పోలీసులు ఐపీసీ 504,505(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? బీజేపీ ప్రభుత్వమా? అని అర్థం కావడం లేదన్నారు. సామంత రాజులా రేవంత్ ఢిల్లీకి రూ.2500 కోట్లు కప్పం కట్టారని ఆరోపించారు. దీనికోసం ఆయన అందరినీ బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి.

## పీవీ నరసింహారావుకు భారతరత్న..

### అవార్డు అందుకున్న కుమారుడు ప్రభాకర్ రావు

**న్యూఢిల్లీ : మరో ఉదయం**



ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారతరత్న అవార్డుల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. పీవీ నరసింహారావు తరపున ఆయన కుమారుడు ప్రభాకర్ రావు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. చౌదరి చరణ్ సింగ్, కర్పూరీ ఠాకూర్, స్వామినాథన్ కుటుంబ సభ్యులు కూడా భారతరత్న అవార్డు అందుకున్నారు. చరణ్‌సింగ్ తరపున ఆయన మనువడు జయంత్ సింగ్, స్వామినాథన్ తరపున ఆయన కుమార్తె నిత్యా రావు, కర్పూరీ ఠాకూర్ తరపున ఆయన కుమారుడు రామ్‌నాథ్ ఠాకూర్ భారతరత్న అందుకున్నారు. రేపు రాష్ట్రపతి, ప్రధాని మోదీ ఎల్‌కే అద్వానీ ఇంటికి వెళ్లి భారతరత్న అవార్డు ప్రదానం చేయనున్నారు.పలు రంగాల్లో విశేష కృషి చేసిన ఐదుగురికి ఇటీవలే కేంద్రం భారతరత్న అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్, బీజేపీ సీనియర్ నాయకులు ఎల్‌కే అద్వానీ, బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించారు.

# మీ పాలనలో బిసిలకు ఒరగబెట్టిందేమిటే

### పదవులన్నీ మీచేతుల్లోనే పెట్టుకున్నారుగా

### బిసి సంక్షేమంపై చర్చకు సిద్దమా

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రిసడెంట్ కెటిఆర్‌కు పొన్నం సవాల్

**హైదరాబాద్,మార్చి30(మరో ఉదయం):**



భారాస పాలనలో బడుగు, బలహీన వర్గాలకు ఏం న్యాయం చేశారో కేటీఆర్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉండగా మీరే అన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి.. ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక కులగణన చేపట్టామన్నారు. భారాస పాలనలో జరిగిన మోసాలన్నీ ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయ న్నారు. గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన మోసాలు అన్ని బయటకు రావడంతో ఆ పార్టీ నేతలు అయోమయంలో పడ్డారని ప్రభాకర్ అన్నారు. శనివారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత కేసీఆర్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఏమి న్యాయం చేశారో మాజీ మంత్రి కేటీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. మీరే అన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బలహీన వర్గాలకు ఏమి చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అధికారం వచ్చాక కులగణన చేపట్టామని తెలిపారు. 16 కులాలకు కార్పొరేషన్లు కేటాయించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే అడిగే స్వేచ్ఛ తమకుందని చెప్పారు. 23 ఏళ్లలో బీఆర్ఎస్‌లో బలహీన వర్గాలకు ఏ ఒక్కరికి న్యాయం చేయలేదన్నారు. బీజేపీ బలహీన వర్గాల వ్యక్తిని అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ నేతలపై విమర్శలు చేసే ముందు కేటీఆర్ వొళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

## కరెంటు, తాగునీటిపై సీఎం సమీక్ష..

### అధికారులకు కీలక ఆదేశాలు

**హైదరాబాద్ :మరో ఉదయం**



3లో

# ఓపిక పట్టండి.. భవిష్యత్తు మనదే..

**మార్చి30(మరో ఉదయం)**

కష్టకాలంలో పార్టీని విడిచిపెట్టిన వాళ్లను ఎట్టిపరిస్థితుల్లోనూ తిరిగి తీసుకోమని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇది పార్టీ తీసుకున్న నిర్ణయమని.. మనకు నష్టం చేసిన వాళ్లను వదిలిపెట్టేది లేదని తెలిపారు. లెక్కలు రాస్తున్నామని.. వడ్డీతో సహా తీర్చుకుంటామని అన్నారు. భవిష్యత్తు మనదేనని.. మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. అప్పటిదాకా ఓపిక పట్టాలని సూచించారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశం శామీర్‌పేటలోని అరణ్య అతిథి గృహంలో జరిగింది.ఈ సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కే కేశవరావుకు ఏం తక్కువ చేశాం.. రాజ్యసభ పదవి ఇచ్చాం.. ఆయన కుమార్తెకు జీహెచ్‌ఎంసీ మేయర్ పదవి.. కుమారుడికి చైర్మన్ పదవి ఇచ్చామని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదని విమర్శించారు. అన్ని ఉద్దెర పథకాలు మొదలుపెట్టి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల పలు సంస్థలు దివాళా తీస్తున్నాయని చెప్పారు. ఎన్నికల ముందు అమలు కాని హామీలు ఇచ్చి ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే



రాష్ట్రంలో కరువు వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎలా ఉండే.. ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలా ఉందో ఒక్కసారి ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. వచ్చిపోయే కరెంటుతో మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని అన్నారు. వడగండ్ల వాన వచ్చిన నష్టం జరిగితే కనీసం ఓదార్చడానికి సైతం ముఖ్యమంత్రి, మంత్రులకు తీరిక లేదని విమర్శించారు. దీన్నిబట్టే రైతులు అంటే ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవాలని సూచించారు. కొత్త పనులు మంజూరు చేయరు గానీ.. గతంలో మంజూరు చేసి జరుగుతున్న పనులను రద్దు చేయడం ఈ సీఎంకే చెల్లిందని హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లాలో రూ.150 కోట్ల విలువైన పనులు రద్ద యినట్లు తెలిపారు. ఇలాంటి వాళ్లు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారని మండిపడ్డారు. రద్దు చేసిన పనులపై గ్రామాల్లో చర్చపెట్టి ప్రజలు వివరించాలని అన్నారు. తమ ప్రాణం అడ్డుపెట్టి అయినా కార్యకర్తల వెంట ఉంటామని భరోసా ఇచ్చారు.భూకబ్జాలు చేసిన వారు మాత్రమే పార్టీ మారుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న ఈ పదేండ్లలో ఎవరినీ వేధించలేదని ఆయన తెలిపారు. కేసీఆర్ రాష్ట్ర గౌరవాన్ని నిలబెట్టారని అన్నారు. 50 ఏండ్లలో జరగని అభివృద్ధిని పదేండ్లలో చేసి చూపించిన నేత కేసీఆర్ అని కొనియాడారు.

## పవన్ కళ్యాణ్ వారాహికి అనుమతి నిరాకరణ

### అధికారుల తీరుతో పవన్ అసహనం

**కాకినాడ,మార్చి30(మరో ఉదయం):**

కాకినాడలో బహిరంగ సభ పాల్గొనేందుకు వారాహి వాహనంలో వెళ్లాలనుకున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు అధికారులు అనుమతి లభించలేదు. ప్రతి సభలోనూ ఈ వాహనాన్ని వినియోగిస్తున్నారు కాబట్టి.. అదే సెంటిమెంట్‌ని కాకినాడ సభలోనూ రిపీట్ చేయాలని భావించారు. ఆ వాహనంపై ఎక్కి, సభలో ప్రసంగించాలని నిర్ణయించారు. కానీ.. అధికారులు రంగంలోకి దిగి, వారాహి వినియోగానికి పర్మిషన్ ఇవ్వలేదు. తాము వారాహికి అనుమతులు ఇవ్వలేమని, చిన్నపాటి డీసీఎంకి మాత్రమే అనుమతి ఇస్తామని అధికారులు తెలిపారు. ఎందుకని జనసేన నేతలు ప్రశ్నించగా.. అందుకు సరైన సమాధానం ఇవ్వలేదు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ వారాహికి పర్మిషన్ ఇవ్వలేమని చెప్పారు. చివరికి ప్రయోజనం లేదనుకున్న పవన్ కళ్యాణ్.. వారాహిని పక్కన పెట్టేయాల్సి వచ్చింది. హోటల్ నుంచి బహిరంగ సభ వేదిక వద్దకు నేరుగా వెళ్లిపోయారు. ఇది అధికార వైసీపీ ఆడుతున్న జగన్నాటకమని అర్థం చేసుకొని, పవన్ వేరే వాహనంలో వెళ్లారు. నిజానికి.. వారాహిలో వెళ్తే, పురోహూతిక అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించాలని పవన్ భావించారు. కానీ.. వారాహికి అనుమతి ఇవ్వకపోవడంతో, పూజలు రద్దు చేసుకొని, సభకు బయలుదేరారు. తప్పని పరిస్థితిలో మరో వాహనం ఎక్కి, పవన్ తన ప్రసంగాన్ని కొనసాగించాల్సి వచ్చింది.



మార్పు కోసం...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## ఎంపికైతే ఏం చేస్తారో నిలదీయాలి !

పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ..ఎన్నికయ్యే పార్లమెంట్ సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే ప్రకటించాలి. తమ హామీలను ప్రజల ముందుంచాలి. సమస్యలను పార్లమెంటులో ఎలా చర్చిస్తారో చెప్పాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీయాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకక ఎంపికి కూడా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడు సార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందుకు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. కొత్తగా 400 సీట్లు అన్న లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగుతున్న బిజెపి ఇందుకు తగిన హామీని ఇస్తుందా అన్నది చూడాలి. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొం టున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. పెట్రో ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ధరలు దాడి చేస్తున్నాయి. జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్దంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటు న్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటి వరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్దం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగుతున్నా.. కందులకు మాత్రం ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగు చట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్దం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఈ సమస్యలపై సమ గ్రంగా చర్చించడం లేదు. రాజ్యాంగం మేరకు అవసరమైనన్ని రోజులు సమా వేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొం దించడం.. ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఇకపోతే ఎన్నికల ముందు గ్యాస్, పెట్రో ధరలను తగ్గించడం, తరవాత పెంచుతూ పోతే ప్రజలు ఏం కావాలన్న కనీస జ్ఞానం కూడా పాలకులకు ఉండడం లేదు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోద యోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్‌కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్ధికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. ఇది గమనించని పాలకులు తాము అనుసరిస్తున్న విధానాల వల్ల వ్యవసాయం భారంగా మారుతోంది. పంటలు పండించిన రైతులను ఆదుకు నేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళన లు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. ఇలాంటి ఆందోళనలు లేకుండా ముందస్తు చర్యలకు ఉపక్రమించడం లేదు. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడింది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. ఇవన్నీ చెప్పుకోవడానికి వేదిక లేదు. చర్చిద్దామంటే పార్లమెంటులో అవకాశం ఇవ్వడం లేదు. అందువల్ల ఎన్నికల ముందే ప్రజలు పార్లమెంట్ చర్చలపై నిలదీయాలి. అప్పుడే పాలకులుగా ఉన్నవారు,ఓట్లు అడుగుతున్న వారు తప్పులు గుర్తిస్తారు. పాలకులంటే దేవలోకం నుంచి దిగివచ్చినట్లుగా చూసే రోజులు పోవాలి. ప్రజాస్వామ్యంలో కూడా రాచరిక పోకడలను అనుసరిస్తున్న వారికి ఓటుతో బుద్ధి చెప్పాలి. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓటేసినంత కాలం ఇలాంటి దౌర్భాగ్యపు పాలన తప్పదు. అందువల్ల తాయిలాలకు లొంగకుండా సమస్యలపై నిలదీసే ధైర్యం తెచ్చుకోవాలి.

# ఊసరవెల్లి, పాములకన్నా డేంజర్

**-కురువృద్దులుగా ఉంటూ బిఆర్‌ఎస్‌కు ద్రోహం**

**-రాజకీయంగా ఎదిగేలా చేసినా పార్టీకి ద్రోహం**

**-చెడ్డీ గ్యాంగులా..పార్టీ మారే గ్యాంగు ఇది**

**-కెకె, కడియంలపై ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శలు**

**హైదరాబాద్,మార్చి30(మరో ఉదయం)**

పార్టీ వీడిన కే కేశవరావు, కడియం శ్రీహరి.. ఊసరవెల్లి, పాము లాంటోళ్లు అని బీఆర్‌ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు. ఊసరవెల్లి ప్రమాదంలో ఉన్నప్పుడు మాత్రమే రంగులు మారుస్తదట. పాము గడ్డ సమయంలోనే తనను ఎవరైనా కొట్టి చంపుతారని అనుకున్నప్పుడు అది పడగ విప్పి కాటేస్తదట. కేకే, కడియం ఈ రెండింటి కంటే ప్రమాదకరం అని ఎర్రోళ్ల శ్రీనివాస్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఎర్రోళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. కురు వృద్ధులైన కేకే, కడియం శ్రీహరి బీఆర్‌ఎస్ పార్టీలో అనేక పదవులు అనుభవించి, అవకాశాలు పొంది ఇవాళ పార్టీ మారుతుంటే సిగ్గు అనిపిస్తుంది. ఎందుకంటే రాజకీయాల్లో వెంటిలేటర్ మీద ఉన్న వీళ్లకు కేసీఆర్ ఆక్సిజన్ ఇచ్చి బతికించుండు. కాంగ్రెస్, టీడీపీలో ఉన్న ఈ లీడర్లకు ఏముండే. కడియం శ్రీహరిని 2014లో వరంగల్ ఎంపీని చేశాం. 2016లో ఎమ్మెల్సీని చేసి డిప్యూటీ సీఎం ఇచ్చాం. అదే విధంగా 2021లో ఎమ్మెల్సీ రెన్యువల్ చేశాం. 2023లో ఎమ్మెల్యేను చేశాం. అది కూడా ఎమ్మెల్సీ పదవి కాలం నాలుగేండ్లు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి కేసీఆర్ గెలిపించారని అన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేను వదిలేసి కడియం శ్రీహరికి కేసీఆర్ అవకాశం ఇచ్చారు. నా బిడ్డకు టికెట్ కావాలంటే వరంగల్ ఎంపీ టికెట్ ప్రకటించారు కేసీఆర్. ఇవాళ గమ్మత్తు ఏంటంటే.. రాజకీయాలకు విలువలు ఉన్నాయా..? అనిపిస్తుంది. మార్చి 27న కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు కడియం కావ్య. 28న సాయంత్రం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఉత్తరం రాశారు అని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదన్నారు. కడియం శ్రీహరి తన 50 ఏండ్ల రాజకీయ సీనియారిటిని ఈ చిల్లర రాజకీయం కోసం వాడుకున్నారని అనిపిస్తుంది. కడియం కావ్యకు ఎంపీ టికెట్ ఇవ్వడంతో.. రాజయ్య, ఆరూరి రమేశ్, పసునూరి దయాకర్ పార్టీకి దూరమయ్యారు. కడియం వల్ల ముగ్గురి వ్యక్తులను కోల్పోయాం. అయినా ఇవాళ పార్టీని డ్యామేజ్ చేశారు. కేసీఆర్‌ను పూర్తిగా మోసం చేశారు. ఇది విలువల్లేని రాజకీయం. ఒక పక్కా ప్రణాళిక ప్రకారం కడియం పార్టీ మారారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయం. వీళ్లను పవర్ బ్రోకర్లు అనాలా..? రియల్ బ్రోకర్లు అనాలా..? అర్థం కావడం లేదు. తెలంగాణ ఉద్యమం నుంచి ఎదిగి వచ్చిన నాయకులం మేం. తెలంగాణ కోసం వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి, ప్రజా సేవ కోసం పాటుపడాలని కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తున్నాం. మీలాంటి వాళ్ల కోసం ఎన్నో త్యాగాలు చేశాం. మేం త్యాగాలు చేసి మీకు పదవులు అప్పజెప్తే.. మీరేమో భోగాలు అనుభవించి ఇప్పుడు పార్టీని తిడుతున్నారు. ఇది సరికాదు. ఇవాళ మీ వల్ల వరంగల్ జిల్లాలో ఎంతో నష్టం జరిగిందని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇకపోతే ఇవాళ తెలంగాణలో తెలుగు దేశం మాస్కు వేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నదని ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్నది రాజకీయ పునరేకీకరణ కాదు. పాత తెలుగు తమ్ముళ్ల పునరేకీకరణ.. వారంతా ఒక వేదిక మీదకు వస్తున్నారు. కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చంద్రబాబు డైరెక్షన్‌లో ఈ చేరికలు నడుస్తున్నాయి. పోరాటాలు, ఉద్యమాలు, కేసులు బీఆర్‌ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు కొత్తకాదు. భయపడేది లేదు అని ఎర్రోళ్ల శ్రీనివాస్ తేల్చిచెప్పారు. కేసీఆర్ నాయతక్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి జరిగింది.. అసలు నాకు కాంగ్రెస్ పార్టీ అంటే గిట్టనే గిట్టదని చెప్పిన కడియం శ్రీహరి ఇవాళ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవడం విడ్డూరంగా ఉందని శ్రీనివాస్ అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీలో కడియం అన్ని పదవులు అనుభవించారు. ఒక ముఖ్యమంత్రి పదవి మాత్రమే రాలేదు. రాజకీయం అంటేనే ఒక రైలు దబ్బాలాంటింది. ఎక్కేటోడు ఎక్కుతాడు దిగేటోడు దిగుతాడు. కానీ పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని డిమాండ్ చేస్తున్నామని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎగతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్‌ఎస్‌లో చేరినప్పుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను శ్రీనివాస్ గుర్తు చేశారు. పార్టీలు మారే ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి అని రేవంత్ అన్నారు. పదవులకు రాజీనామా చేసి వస్తేనే పార్టీలోకి తీసుకుంటాం అన్నారు. రాజీనామాలు చేయకుండా పార్టీలో చేరితే ఆ నాయకుల ఇండ్ల ముందు చావు డప్పులు కొట్టిస్తాం అన్నాడు రేవంత్. మరి ఇవాళ పార్టీలు మారుతున్న ఎమ్మెల్యేల విషయంలో రేవంత్ ఈ రెండు బాధ్యతలు తీసుకోవాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ రెండు పనులు పూర్తయ్యాకనే కాంగ్రెస్‌లోకి చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. చెడ్డీ గ్యాంగ్ మాదిరి ఇది వలసల గ్యాంగ్ అని విమర్శించారు. ఈ పదేండ్లు అన్ని రకాల పదవులు అనుభవించి, ఇవాళ పార్టీ మారుతున్నారని ధ్వజమెత్తారు. తీర్థయాత్రలు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తున్నాం అని కేకే అంటున్నారు. ఈ మాటలు వింటుంటే సిగ్గు అనిపిస్తుంది. రాజకీయాలు నేటి తరానికి ఆదర్శంతంగా ఉండాలి. మీకు టీఆర్‌ఎస్ పార్టీ తీర్థయాత్రలాగా కనబడుతుందా..? 85 ఏండ్ల వయసులో ఉన్న రాజకీయ కురవృద్ధులు ఇలా మాట్లాడం మంచిది కాదు. మరి కాంగ్రెస్ నుంచి కాశీకి పోతారు అది గుర్తుంచుకోండి. ఈ రాష్ట్రంలో పార్టీలు మారే నాయకులు కొంతమంది ఉంటారు. హైదరాబాద్‌లో చెడ్డీ గ్యాంగ్ మాదిరిగా ఇలా పార్టీలు మార్చే గ్యాంగ్ ఉంది. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి వెళ్తుంటారు. అక్కడ కష్టపడి పని చేసే నాయకులకు అవకాశాలు రానివ్వకుండా వాటన్నింటినీ ఈ వలస నేతలు లాగేసుకుంటారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీలో ఉండే యువ నాయకత్వం నిరసన వ్యక్తం చేయాలి. అధికారం కోసం మీరంతా కష్టపడ్డారు. కానీ ఇలా పార్టీలు మారే వారి వల్ల నష్టం కలుగుతుంది. రాజకీయ ద్రోహులు.. ఇలాంటి వారు ఎక్కడున్న ప్రమాదమే. రాజకీయాలకు కొత్తదనం తీసుకురావాలి కానీ.. ఇలా పార్టీలు మారి రాజకీయాలను భ్రష్టు పట్టించ కూదన్నారు. నాయకులపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. కడియంను చూసి తెలంగాణ ప్రజలు అస్యహించుకుంటున్నారు. కడియం శ్రీహరికి కేసీఆర్ అపారమైన గౌరవం ఇచ్చారు. కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రపూరితంగా గత కొద్ది రోజుల నుంచి కడియం వ్యవహరించారు. తాను గొప్ప నాయకుడిని అని కడియం శ్రీహరి అనుకుంటున్నారు. సొంత ఇమేజీ మీద గెలిపించే శక్తి ఉందా..?

వయసు పెరిగిన ప్రతి వ్యక్తి మేధావి అనుకుంటే పొరపాటు. దానికి కొన్ని విలువలు ఉంటాయి. మీకు రాజకీయంగా విలువలు ఉన్నాయకుంటే పొరపాటు. మీరంత స్వార్థపరులు, పవర్ బ్రోకర్లు. ఇలాంటి నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారు. ఎస్సీల గురించి ఏనాడూ మాట్లాడలేదు. వ్యక్తిగత జీవితంపైనే కడియం శ్రీహరికి ధ్యాస. టీడీపీలో ఉన్నప్పుడు కేడర్‌ను ఎదగనివ్వలేదు. బీఆర్‌ఎస్‌లో కూడా ఎదగనివ్వలేదు కడియం అని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# కరెంటు, తాగునీటిపై సీఎం సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు

రాష్ట్రంలో అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని, తాగునీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ఎండాకాలం కావటంతో రాష్ట్రంలో విద్యుత్తు(%ూశీషవతీ%) డిమాండ్ పెరిగిందని, అందుకు సరిపడే విద్యుత్తును అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు.

డిమాండ్ కు సరిపడేంత విద్యుత్తు అందుబాటులో ఉందని, కరెంటు పోయిందనే ఫిర్యాదు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. రోజురోజుకు ఎండలు మండుతుండటం విద్యుత్తు డిమాండ్ పెరుగుతుండటంతో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్తు లభ్యత, తక్షణ అవసరాలపై ఆదేశాలిచ్చారు. గత ఏడాది కంటే రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా విద్యుత్తును సరఫరా చేయటం కొత్త రికార్డును నమోదు చేసిందని అన్నారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చిలో డిమాండ్ గణనీయంగా పెరిగిందని, పీక్ డిమాండ్ ఉన్నప్పటికీ కోత లేకుండా విద్యుత్తును అందించటంలో డిస్కంలు సమర్థవంతమైన పాత్ర పోషించాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్క(%దీఖఱ ఎఱనెతీఝుఝుతీస్ఝు%) ను అభినందించారు. వేసవి అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు సరఫరా చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా, పంటలు ఎండిపోకుండా, పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు.

**తాగునీటి కొరత లేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు..**

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని సూచించారు. బోర్ వెల్స్ , బావులన్నింటినీ తాగునీటి అవసరాలకు వాడుకోవాలని, సమీపంలో ఉన్న నీటి వనరులన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సమస్య ఉన్న చోట తక్షణ పరిష్కారాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు.వేసవి కోసం ప్రత్యేకంగా గ్రామాల వారీగా డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని చెప్పారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర స్థాయి నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలలో తాగునీటి కొరతను అధిగమించేందుకు వాటర్ ట్యాంకులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ట్యాంకర్లు బుక్ చేస్తే ఆలస్యం లేకుండా 12 గంటల్లోపు అవసరమైన చోటికి చేరేలా చూడాలని, అందుకు సరిపడేన్ని ట్యాంకర్లు సమకూర్చుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# పాలనపై సోయిలేని సీఎం రేవంత్

**పంటలు ఎండిపోయి రైతులు ఏడుస్తున్నా పట్టింపేది**

**కెసిఆర్ సిఎంగా ఉంటే..ఈ కష్టం వచ్చేదా**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు**

**నల్లగొండ,మార్చి30(మరో ఉదయం):**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలనపై సోయి లేదని మాజీ మంత్రి, సూర్యాపేట బిఆర్‌ఎస్ జగదీశ్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. పంటలు ఎండిపోయి రైతులు అల్లాడుతుంటే కనీసం సమీక్ష కూడా చేయడం లేదన్నారు. ఇదేనా పాలన అంటే అని విమర్శించారు. నల్గొండ జిల్లా కేంద్రంలో జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎంపీ లింగయ్య యాదవ్, ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ఆదివారం నల్లగొండ జిల్లాలో పర్యటిస్తారని తెలిపారు. ఉదయం 9గంటలకు బయలుదేరి భువనగిరి మీదుగా జనగామ వెళ్తారన్నారు. మొదట దేవరప్పులలో ఎండిన పంటలను పరిశీలిస్తారని చెప్పారు. ఆ తర్వాత సూర్యాపేట జిల్లాలోని అర్వపల్లి, తుంగతుర్తి మండలాల్లో ఎండిన పంటలను పరిశీలిస్తారన్నారు. అనంతరం సూర్యాపేట పట్టణంలోని జనగామ రోడ్‌లోని పంటలను పరిశీలిస్తారన్నారు. సూర్యాపేటలో మీడిఆయాతో మాట్లాడుతారని అన్నారు. అక్కడి నుంచి హాలియా, మిర్యాలగూడ రోడ్ పక్కన ఉన్న సాగర్ ఆయకట్టులో ఎండిన పొలాలను పరిశీలించి.. హైదరాబాద్‌కు బయలుదేరుతారన్నారు. ఆరోగ్యం బాగా లేకున్నా రైతుల కష్టాలు చూడలేక కేసీఆర్ ఆదివారం అన్నదాతల వద్దకు వస్తున్నారన్నారు. రేవంత్‌కి పరిపాలనపై సోయిలేదని.. ఇప్పటివరకు వ్యవసాయంపై సమీక్ష లేదని.. మంత్రి కూడా సమీక్ష చేయలేదరన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కేసీఆర్ ఉంటే భూమి ఆకాశనీ ఒక్కటి చేసైనా సరే అన్నదాతలకు నీళ్లు అందించేవారన్నారు. కానీ, ఇవాళ దరిద్రమైన ప్రభుత్వం ఉన్నదన్నారు. రాష్ట్రంలో నీళ్లు అందక లక్షల ఎకరాలు ఎండిపోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు మోర పెట్టుకున్నా ప్రభుత్వంలో కదలిక లేదన్నారు. నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్నా ఇవ్వలేదని.. ప్రభుత్వం నిర్లక్ష్యంతో అన్నదాతలు ఆగం అయ్యారన్నారు. ÷ిసీఆర్‌పై కోపంతో రైతులను బలి పెట్టారు కాంగ్రెస్ వాళ్లు..



సాగర్‌లో డెడ్ స్టోరేజ్ నీళ్లు ఉన్నా అప్పుడు నీళు అందించామన్నారు. అన్నదాతలను కాపాడుకున్నామని.. కానీ, ఇప్పుడు పట్టించుకునే నాథుడే లేడని.. ఎస్సారెస్పీ కింద సూర్యాపేట జిల్లాలో నీళ్లు ఇస్తామన్నారు. పంటలు సాగు చేయండని చెప్పి మరి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. నీళ్లు ఇవ్వక ఎక్కడికక్కడ ఎండిపోయాయని అన్నారు. జిల్లా మంత్రులు అక్రమ వసూళ్లు, దందాలు మొదలుపెట్టారని మండిపడ్డారు. మిల్లర్లను బెదిరింపు చేసి కోట్లు వసూలు చేశారని.. మిల్లర్లు ఏమో అన్నదాతలను పీక్కోని తింటున్నరని విమర్శించారు. కోమటిరెడ్డి ఓ బడ్డారఖాన్.. ఓ జోకర్.. ఆయన మాటలకు ఎక్కడ విలువ లేదన్నారు. ఎంపీ లింగయ్య యాదవ్ రేవంత్ రెడ్డి సీఎం ఉడడం లేదన్నారు. దౌర్భాగ్యం జిల్లాలో నష్టపోయిన రైతులకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. కేసీఆర్ జిల్లాలో పర్యటిస్తున్నారని, రైతుల అండగా ఉంటారన్నారు. పరిపాలన చేతకాక రేవంత్ అడ్డగోలుగా ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ నయవంచనను అర్థం చేసుకోవాలని కోరారు. రేపటి ఎన్నికల్లో ప్రజలు నిలదీస్తే సమస్యలు తెలుస్తాయని అన్నారు. రైతులకు ఏం సమాధానం చెబుతారో చూస్తామని అన్నారు.

# టిక్కెట్ రాకున్నా బాధ లేదు

**ధర్మవరంలో బిజెపి గెలుపునకు కృషి**

**టిడిపి నేత పరిటాల శ్రీరామ్ వెల్లడి**

**శ్రీ సత్యసాయి జిల్లా,మార్చి30(మరో ఉదయం):**

ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం – జనసేన – బీజేపీ పొత్తు పెట్టుకున్న క్రమంలో పొత్తుల్లో భాగంగా కొంతమంది టీడీపీ నేతలకు అధిష్ఠానం టికెట్ కేటాయించలేకపోతోంది. పొత్తుల్లో భాగంగా ధర్మవరం టికెట్ బీజేపీకి కేటాయించారు. అయితే మొదటగా టీడీపీకి టికెట్ వస్తుందని భావించారు. ఇక్కడ నుంచి టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్ పోటీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రచారాన్ని కూడా ప్రారంభించారు. తాను పోటీ చేస్తానని టీడీపీ చీఫ్ చంద్రబాబుకు శ్రీరామ్ చెప్పినట్లు సమాచారం. అయితే టికెట్‌ను ఆశించిన ఆయనకు భంగపాటే కలిగింది. అయితే ఈ విషయంపై శ్రీరామ్ స్పందించారు. రాబోయే ఎన్నికల్లో తనకు టికెట్ రాకపోయినా బీజేపీ అభ్యర్థి సత్యకుమార్‌కు సహకరిస్తానని తెలిపారు. కొందరిలాగా ఓటమి తర్వాత కార్యకర్తలను వదిలేసే టైపు తాను కాదని ధర్మవరం తెలుగుదేశం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. శనివారం నాడ ఆయన మీడియాతో మాట్లాడుతూ... ధర్మవరంలో టీడీపీ సింబల్ మాత్రమే లేదని మిగిలినదంతా సేమ్ టు సేమ్ అని చెప్పారు. టికెట్ రానంత మాత్రాన పారిపోయే వ్యక్తిని కాదన్నారు. త్యాగం మాటల్లోనే కాదని.. చేతల్లో కూడా చూపించామని అన్నారు. కష్టం, నష్టం వచ్చినా.. తన ప్రయాణం ధర్మవరంలోనేనని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. ఐదేళ్ల క్రితం శ్రీరామ్ వేరు.. ఇప్పుడు శ్రీరామ్ వేరని అన్నారు. ధర్మవరంలో ప్రతి కార్యకర్త ధైర్యంగా అడుగు ముందుకు వేయాలని చెప్పారు.

# సహకార రంగం బలోపేతం కావాలి

## -రైతులను ఆదుకునేలా కమిటీల ఏర్పాటు -దుబారాను అరికట్టకపోతే ఖజానాపై భారం

హైదరాబాద్,మార్చి30

(మరో ఉదయం)

సహకార వ్యవస్థలో దగుల్బాజీలు చేరడం వల్ల అది నిర్వీర్యం అవుతోంది. రైతులను ఆదుకుని వారికి అండగా నిలవాల్సిన సహకార రంగం పూర్తిగా కట్టుతప్పింది. సహకార బ్యాంకులు తమ విధానాలను పూర్తిగా తుంగలో తొక్కాయి. నిజానికి గ్రామస్థాయిలో సహకార రంగం బలంగా ఉంటే.. రైతులు బలపడతారు. సహకార రంగంతో పాటు మార్కెట్ వ్యవస్థ కూడా బలంగా ఉండాలి. తెలంగాణలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసినా అవి కేవలం ఓ రాజకీయ కమిటీలుగా పనిచేసాయి. పదవుల కోసం సృష్టించిన కమిటీలుగా దిష్టి బొమ్మలులగా నిలిచాయి. దీనిని ప్రకటించి నప్పుడు ఆనాటి సిఎం సిఎం కెసిఆర్ ఎన్నో ఆదర్శాలు ప్రకటించారు. రైతు సమన్వయ సమితులు ఎక్కడా ఒక్క రైతు సమస్యను పరిష్క రించిన దాఖలాలు లేవు. మార్కెట్లో రైతులు పడిగాపలు కాసినా, ధరలు రాక అవస్థలు పడ్డా,,ధాన్యం తడిసి నెత్తీనోరు మొత్తుకున్నా దానికి నాటి ఛైర్మన్‌గా, నేడు ఎమ్మెల్యేగా ఉన్న పల్లా రాజేశ్వరరెడ్డి ఎక్కడా కానరాలేదు. నిజానికి రైతులకు అండగా ఉండాల్సిన సమన్వయ సమితులు ఉత్సవ విగ్రహాల్లా మారాయి కనుకనే రైతులపై కేంద్రంతో పోరాడుతున్నారు. తెలంగాణకు సంబంధించి రైతు విధానాలు రూపొందించడంలో ఈ సమితి పూర్తిగా విఫలం అయ్యింది. రైతులు తమ బాధులు పడలేక అందరి లాగే తానూ ఏదో పట్నం వెళ్లి పనిచేసుకుంటూ పొట్ట పోసు కుంటానని నిర్ణయించు కుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. వ్యవ సాయం పడావు పడితే ప్రజలకు అన్నపానీ యాలు దొరకవు...ఆధునిక యువతకు వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబ ాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వడం..ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం.. ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావరణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. రతైఉబంధు పేరుతో దుబారాగ చేయడం కూడా సరికాదు. వ్యవ సాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవ సాయం చేయొచ్చు అన్న భావన కలి గించాలి. గత పదేళ్లలో తీసుకున్న చర్యలు మేలుచేసేవిగా లేవనే చెప్పాలి. పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు ఆందోళన లేకుండా పంటలను అమ్ముకోవడం లేదు. నిశ్చిం తంగా మార్కెట్‌కు వచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలం బించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్క గలదు. అయితే మార్కెటింగ్ వ్యవస్థ ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ము కోలేక పోతున్నారు. ఆర్థికంగా అండగా నిలవాలన్న విధంగా కార్యక్రమాలు చేయాలి. అప్పుడే దేశం కూడా ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలకు తక్కువ ధరలో ఆహారధాన్యాలు అందుతాయి. ఎగుమతుల ద్వారా విదేశీమారకం సంపాదించు కోగలు గుతాం. ఆలా చేయనంత కాలం భారత అన్నదాతల తలరాత మారదు. కేవలం రైతుబంధు, ఉచిత విద్యుత్ సరఫరాతో సత్ఫలితాలు రావని గుర్తించడం లేదు. రైతుబంధులోనూ వ్యవసాయం చేయని వారి ఖాతాల్లో నగదు పడిపోతోంది. దీనిని సమీక్షిం చాల్సిన అవసరం ఉంది. పోరంబోకు భూములున్న వారికి రైతుబంధు పేరుతో లక్షల్లో జమ చేసారు. దీనిపై సమీక్షించాలి. ఇలా డబ్బు వృధాను అరికట్టాలి. వ్యవసాయం చేస్తున్నారా లేదా.. ఆ భూముల్లో ఏ పంటలు పండుతున్నాయో గుర్తించాలి. ఇలాంటి భూములకు ఉచిత విద్యుత్ ఇస్తూ గృహ వినియోగ దారులపై ఛార్జీల భారం మోపడం సరికాదు. నీటిసౌకర్యం పెరగడంతో తెలంగాణలో ధాన్యం దిగుబడులు కూడా పెరిగాయి. అయితే ఈ మేరకు కొనుగోళ్లు మాత్రం సాగడం లేదు. చివరి గింజవరకు ధాన్యం కొంటామన్న ప్రకటనకు కట్టుబడి విస్తృత ఏర్పాట్లు చేయాలి. తెలంగాణలో చేపట్టిన రైతుబంధు పథకం ఎంతగా దుర్వినియోగం అయ్యిందో చూశాం. దీనిని గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటు. వారికి అందించిన పెట్టుబడి ప్రోత్సాహకం అన్నది వారిలో భరోసా కల్పించేదిగా మాత్రమే ఉండాలి. రైతును రాజు చేసేందుకు, వ్యవ సాయాన్ని పండగ చేసేందుకు తీసు కొచ్చిన రైతుబంధు పథకం కేవలం ఓట్ల పథకంలా మారిందు. చెరువుల పునురుద్దరణ కార్యక్రమాలు డొల్ల అని తేలాయి.

# సీసీకెమెరాల ఏర్పాటుతో నేరాల గుర్తింపు

## పట్టణాల్లో ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సాహం

## పలుపట్టణాల్లో సహకారాం అందిస్తున్న దాతలు

హైదరాబాద్,మార్చి30(మరో ఉదయం):

శాంతి భద్రతల పరిరక్షణలో సీసీకెమెరాల పాత్ర కీలకంగా మారింది. దీంతో పోలీసులు వీటిని ఏర్పాటు చేసేందుకు ఎక్కడిక్కడ ప్రోత్సహిస్తున్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సంఘాలను పిలిచి మాట్లాడుతున్నారు. ఓ మోస్తరు పట్టణంలో ఇప్పుడు వీటి ఏర్పాటు సాగుతోంది. 33 జిల్లాల కేంద్రాలతో పాటు చోటమోటా పట్టణాల్లో కూడా వీటి ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నారు. స్థానికంగా ఉన్న వ్యాపారులను ఇతరలను పిలిచి మాట్లాడుతున్నారు. ఇటీవల అనేక కేసుల్లో సిసి కెమెరాల ఫుటేజీ బాగా పనికి వస్తోంది. నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో అవి కీలకంగా మారాయి. అందుకే కాలనీలు మొదలు,రోడ్లకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నారు. దాతల నుంచి సహకారం తీసుకుని సిసి కెమెరాల ఏర్పాటును చేయిస్తున్నారు. సిసి కెమెరాలు ఉన్నచోట జరిగే నేరాల్లో త్వరాగా ఫలితాలు వస్తున్నాయని పోలీస్ అధికారులు కూడా ప్రకటించారు. ఇకపోతే నగరంలో పది లక్షల సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళు తున్నట్లు గతంలోనే డిజిపి తెలిపారు. ప్రజా భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోనే గొలుసు చోరీలను నివారించ గలిగారు. సీసీ కెమెరాలు అలసిపోయేవి కావని, 24గంటలు పనిచేస్తూనే ఉంటాయని, దీని ద్వారా నేరగాళ్ల ఆచూకిని త్వరగా గుర్తించే వీలుంటుందన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్న ఎనిమిదిగంటల మాత్రమే నిఘా ఉండగలరని, అంతకుమించి ఉండే పరిస్థితి ఉండదు. ఒకవేళ నేరగాళ్లను గుర్తించిన కేసుల సమయంలో సాక్ష్యులుగా వీరు ఉండలేరని, అదే సీసీ కెమేరాలైతే నిజనిర్ధారణ వేగంగా అవుతుందన్నారు. కోర్టుల్లో కూడా సీసీ కెమెరాల ద్వారా ఎటువంటి సంశయం లేకుండా శిక్షలు విధించే అవకాశాలు ఉంటాయి. అందుకే నగరంలో అన్ని ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రాన్ని నేరరహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు పోలీస్‌శాఖ విశేషంగా కృషి చేస్తున్నది. దానికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తున్నది. దేశంలోనే తెలంగాణ పోలీసింగ్‌కు మంచి గుర్తింపు కూడా వచ్చింది. దానిని కాపాడుకుంటూ మరింత పేరుపొందేలా, ప్రజల్లో భరోసా కల్పించేలా ముందుకు సాగుతున్నారు. ఇటీవల అనేక కేసుల పరిష్కారంలో సిసి కెమెరాల ఫుటేజీ కీలకంగా మారింది.

# గులాబీ బాస్‌కు వరుస షాక్‌లు

## -కాంగ్రెస్‌లో చేరిన మేయర్ విజయలక్ష్మి-మాజీ ఎమ్మెల్సీ పురణం సతీష్

## -గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్న అంబర్‌పేట ఎమ్మెల్యే



హైదరాబాద్,మార్చి30

(మరో ఉదయం)

సహకార వ్యవస్థలో దగుల్బాజీలు చేరడం వల్ల అది నిర్వీర్యం అవుతోంది. రైతులను ఆదుకుని వారికి అండగా నిలవాల్సిన సహకార రంగం పూర్తిగా కట్టుతప్పింది. సహకార బ్యాంకులు తమ విధానాలను పూర్తిగా తుంగలో తొక్కాయి. నిజానికి గ్రామస్థాయిలో సహకార రంగం బలంగా ఉంటే.. రైతులు బలపడతారు. సహకార రంగంతో పాటు మార్కెట్ వ్యవస్థ కూడా బలంగా ఉండాలి. తెలంగాణలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసినా అవి కేవలం ఓ రాజకీయ కమిటీలుగా పనిచేసాయి. పదవుల కోసం సృష్టించిన కమిటీలుగా దిష్టి బొమ్మలులగా నిలిచాయి. దీనిని ప్రకటించి నప్పుడు ఆనాటి సిఎం సిఎం కెసిఆర్ ఎన్నో ఆదర్శాలు ప్రకటించారు. రైతు సమన్వయ సమితులు ఎక్కడా ఒక్క రైతు సమస్యను పరిష్క రించిన దాఖలాలు లేవు. మార్కెట్లో రైతులు పడిగాపలు కాసినా, ధరలు రాక అవస్థలు పడ్డా,,ధాన్యం తడిసి నెత్తీనోరు మొత్తుకున్నా దానికి నాటి ఛైర్మన్‌గా, నేడు ఎమ్మెల్యేగా ఉన్న పల్లా రాజేశ్వరరెడ్డి ఎక్కడా కానరాలేదు. నిజానికి రైతులకు అండగా ఉండాల్సిన సమన్వయ సమితులు ఉత్సవ విగ్రహాల్లా మారాయి కనుకనే రైతులపై కేంద్రంతో పోరాడుతున్నారు. తెలంగాణకు సంబంధించి రైతు విధానాలు రూపొందించడంలో ఈ సమితి పూర్తిగా విఫలం అయ్యింది. రైతులు తమ బాధులు పడలేక అందరి లాగే తానూ ఏదో పట్నం వెళ్లి పనిచేసుకుంటూ పొట్ట పోసు కుంటానని నిర్ణయించు కుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. వ్యవ సాయం పడావు పడితే ప్రజలకు అన్నపానీ యాలు దొరకవు...ఆధునిక యువతకు వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబ ాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వడం..ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం.. ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావరణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. రతైఉబంధు పేరుతో దుబారాగ చేయడం కూడా సరికాదు. వ్యవ సాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవ సాయం చేయొచ్చు అన్న భావన కలి గించాలి. గత పదేళ్లలో తీసుకున్న చర్యలు మేలుచేసేవిగా లేవనే చెప్పాలి. పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు ఆందోళన లేకుండా పంటలను అమ్ముకోవడం లేదు. నిశ్చిం తంగా మార్కెట్‌కు వచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలం బించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్క గలదు. అయితే మార్కెటింగ్ వ్యవస్థ ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ము కోలేక పోతున్నారు. ఆర్థికంగా అండగా నిలవాలన్న విధంగా కార్యక్రమాలు చేయాలి. అప్పుడే దేశం కూడా ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలకు తక్కువ ధరలో ఆహారధాన్యాలు అందుతాయి. ఎగుమతుల ద్వారా విదేశీమారకం సంపాదించు కోగలు గుతాం. ఆలా చేయనంత కాలం భారత అన్నదాతల తలరాత మారదు. కేవలం రైతుబంధు, ఉచిత విద్యుత్ సరఫరాతో సత్ఫలితాలు రావని గుర్తించడం లేదు. రైతుబంధులోనూ వ్యవసాయం చేయని వారి ఖాతాల్లో నగదు పడిపోతోంది. దీనిని సమీక్షిం చాల్సిన అవసరం ఉంది. పోరంబోకు భూములున్న వారికి రైతుబంధు పేరుతో లక్షల్లో జమ చేసారు. దీనిపై సమీక్షించాలి. ఇలా డబ్బు వృధాను అరికట్టాలి. వ్యవసాయం చేస్తున్నారా లేదా.. ఆ భూముల్లో ఏ పంటలు పండుతున్నాయో గుర్తించాలి. ఇలాంటి భూములకు ఉచిత విద్యుత్ ఇస్తూ గృహ వినియోగ దారులపై ఛార్జీల భారం మోపడం సరికాదు. నీటిసౌకర్యం పెరగడంతో తెలంగాణలో ధాన్యం దిగుబడులు కూడా పెరిగాయి. అయితే ఈ మేరకు కొనుగోళ్లు మాత్రం సాగడం లేదు. చివరి గింజవరకు ధాన్యం కొంటామన్న ప్రకటనకు కట్టుబడి విస్తృత ఏర్పాట్లు చేయాలి. తెలంగాణలో చేపట్టిన రైతుబంధు పథకం ఎంతగా దుర్వినియోగం అయ్యిందో చూశాం. దీనిని గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటు. వారికి అందించిన పెట్టుబడి ప్రోత్సాహకం అన్నది వారిలో భరోసా కల్పించేదిగా మాత్రమే ఉండాలి. రైతును రాజు చేసేందుకు, వ్యవ సాయాన్ని పండగ చేసేందుకు తీసు కొచ్చిన రైతుబంధు పథకం కేవలం ఓట్ల పథకంలా మారిందు. చెరువుల పునురుద్దరణ కార్యక్రమాలు డొల్ల అని తేలాయి.

# బీఆర్‌ఎస్‌కు వరుస షాక్‌లు

## కాంగ్రెస్ ఖాతాలో పడ్డ కామారెడ్డి మున్సిపాలిటీ

కామారెడ్డి,మార్చి30(మరో ఉదయం):

తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఓ వైపు సీనియర్లు పార్టీని వీడుతుంటే.. మరోవైపు స్థానిక సంస్థల్లో ఆ పార్టీ మరింత బలహీనపడుతుంది. తాజాగా కామారెడ్డి బీఆర్ఎస్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆమె ఛైర్ పర్సన్ పదవి కోల్పోయారు. కామారెడ్డి కొత్త మున్సిపల్ ఛైర్ పర్సన్‌గా కాంగ్రెస్ కౌన్సిలర్ గడ్డం ఇందుప్రియ ఎన్నికయ్యారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ జాహ్నవిపై సొంత పార్టీ కౌన్సిలర్లే తిరుగుబాటు చేశారు. అవిశ్వాసానికి పరోక్షంగా 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు సహకరించారు. మొత్తం 49 మంది కౌన్సిలర్లకు గానూ, కాంగ్రెస్‌కు 27, బిఆర్ఎస్‌కు 16, బీజేపీకి ఆరుగురు ఉన్నారు. అవిశ్వాస తీర్మానం సమయంలో కోరం సరిపోక పోవడంతో కాంగ్రెస్ కు అనుకూలంగా 9మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరయ్యారు. బీఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్న ఈ 9మంది కౌన్సిలర్లు ప్రత్యేక క్యాంపు నుంచి నేరుగా సమావేశానికి హాజరయ్యారు. బలపరీక్షలో జాహ్నవిని ఓడించడానికి ముందుగానే స్కెచ్ వేయగా.. వీరికి బీఆర్ఎస్‌కు చెందిన ముఖ్య నేత అండగా నిలిచినట్లు తెలుస్తోంది. అవిశ్వాసానికి అనుకూలంగా 27 మంది చేతులు ఎత్తడంతో తీర్మానం నెగ్గింది. దీంతో కొత్త ఛైర్మన్‌గా గడ్డం ఇందుప్రియను ఎన్నుకున్నారు. బీజేపీ కౌన్సిలర్లు సమావేశానికి హాజరుకాలేదు. ఇందుప్రియ కామారెడ్డి 8వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్నారు. ఆమె అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఛైర్‌పర్సన్‌పై అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయం బయట టపాసులు కాల్చి స్వీట్లు పంచుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు.




# వంకర బుద్ధితో వండిన కుండకే ఎసరు పెట్టిండు

## - దొడ్ల వెంకటేష్ గౌడ్ పై జిల్లా గణేష్ నేత ఫైర్

శేరిలింగంపల్లి/మరో ఉదయం

కార్పొరేట్ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని ఆల్విన్ కాలనీ డివిజన్ బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత డిమాండు చేశారు.దొడ్ల వెంకటేష్ గౌడ్ పార్టీ మార్పు పై శనివారం జిల్లా గణేష్ నేత పత్రికా ప్రకటన విడుదల చేశారు. "శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఫార్టీ నుండి రెండు సార్లు గెలిసి కోట్లు సంపాదించుకొని ప్రభుత్వం కోల్పోయి మూడు నెలల వ్యవధి లోనే ఫార్టీ మార్పు స్వలాభం కోసం తప్పా మిగతాది ఏమి లేదు. తనే స్వయంగా పలు మార్లు తొంభై శాతం పనులు డివిజన్ లో పూర్తి అయినవి అని మీడియా సమక్షంలో చెప్పిండు. మరి ఇంకా దేనికోసం పార్టీ మారి నట్టు, అసలు ఉద్యమ కాలం నుండి పార్టీ సిద్ధాం తాలకు కట్టుబడి ఫార్టీ ఉనికిని కాపా డుటకు ఆర్థికంగా రాజకీయ పరంగా అప్పటి నుండి ఇప్పటివరకు నష్టపోయింది మేము , అయన వెళితే వేళ్ళని మేము మాత్రం మా ఎం ఎల్ ఏ గాంధీ వెంటే ఉంటాం. మొన్నటికి మొన్న కార్యకర్తల అభీష్టం మేరకు బి ఆర్ ఎస్ పార్టీ మారె ప్రసక్తే లేదు అన్న ఈ నక్కజిత్తుల మనిషి తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన వైనం. ఈయన రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజు, అసలు ఈయన ఆధ్వర్యంలో ఒక్క నాయ కుడు, కార్యకర్త బాగు పడ్డది లేదు, సొంతలాభం తప్పా వేరే ఆలోచన లేదు తనకి, రాజకీయ గురువు ఎంఎల్ఏ కృష్ణరావు స్థానిక ఎంఎల్ఏ గాంధీ ఎంఎల్సీ నవీన్ రావు ని కాదని ఎందుకు వెళ్లి నట్టు నిజంగ చెప్పాలంటే మొదటి సారి కార్పొరేటర్ ఎలక్షన్ లో కోవంరగని వెంకటేష్ గౌడ్ కు టికెట్ వస్తే మాకు అన్యాయం జరిగింది అని కోపంతో పక్కోడి కంచంలో అన్నం లాగి మనోడు కదా అని ఇతనికి పెడితే వంకర బుద్ధితో వండిన కుండకే ఎసరు పెట్టిండు , అసలు కార్యకర్తలకోసం ఫార్టీ మారడం ఏంటి, వెంకటేష్ గౌడ్ మాటల వల్ల బాధపడి పార్టీ మారినవాళ్ళు చాలామంది ఉన్నారు, ఎప్పుడైతే కార్యకర్తలను ఎలక్షన్లో అడ్డమీద కూలీలకన్న హీనంగా చూసినడో అప్పుడే మా దృష్టిలో ఆయన స్తానాన్ని కోల్పోయాడు, అసలు కార్యకర్తలు అని ప్రేమ వలకబోసేటోడు మరి వారు ఉంటున్న స్థలం లో అభివృద్ధి పను ల క ై వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న సీనియర్ నా య ు క ు ల ు క నీ స ం కలు పుకు ప ో య ే ఆలోచన లేదు. కానీ కార్య కర్తల బాగుకోసం ఫార్టీ మారు తున్న అనడం మాత్రం విడ్డురం. కార్య కర్తలను మహిళలను గౌర వించేది లేదు కనీసం ఒక్క కార్య కర్తకు ఇబంది ఉంటే సంబ్బందిత పీఎస్ కు వచ్చి వారికి న్యాయం చేసిన దాఖలాలు లేవు. కార్యకర్తల మధ్య విబేధాలు ఉంటే ఇరుపక్షాల వాళ్లను కూర్చోబెట్టి ఒక కుటుంబ పెద్దగా మాట్లాడి ఆ సమస్యని పరిష్కరం చేయక పొగా పైపెచ్చు కార్యకర్తలపై కేసు పెట్టించిన చరిత్ర ఉన్నది , అందుకే కదా మన ఫార్టీ వాళ్ళు పార్టీని వీడి ఈ మధ్య కాలంలో చాలామంది వేరే పార్టీలో చేరింది ఇది నిజం కాదా, తాను చేసిన అభివృద్ధి అంటుండు కానీ, బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం స్థానిక ఎం ఎల్ ఏ గాంధీ అన్నివిధాల సహకరించి అభివృద్ధికి తగిన ఆర్థిక సహాయాన్ని ఈ డివిజన్ కు ఇచ్చి నారు కాబట్టే అభివృద్ధి సాధ్యం ఐనది ఇదంతా తన ఖాతాలో వేసుకుంటే నమ్మే వాళ్ళు ఎవరు లేరు , అసలు కార్పొరేటర్ గా గెలవక ముందు తన పరిస్థితి గెలిచిన తరువాత పరిస్థితి ఎంట నేది సీనియర్ నాయకులకి అందరికి తెలుసు, బి ఆర్ ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచిన నీవు వారికి క్షమాపణ చెప్పి కార్పొరేటర్ పదవికి రాజీనామా చేసి నీకు నచ్చిన పార్టీలో చేరు" అని జిల్లా గణేష్ నేత డిమాండ్ చేసారు. ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించి నిజమైన కార్యకర్తలకు అండగా ఉండి వారి ఎదుగుదలకు సహకరిస్తారని ఆశిస్తున్నానని గణేష్ నేత తెలిపారు.



# నిబంధనల ప్రకారం అన్ని సరిగ్గా ఉంటేనే లే-అవుట్లు ఆమోదం

వనపర్తి బ్యూరో, మరో ఉదయం :



ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 105 అనుసరించి అన్ని నిబంధనలు పాటిస్తేనే లే అవుట్ లు ఆమోదం పొందుతాయని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి లే-అవుట్ కమిటీ సమావేశం జరిగింది. టీఎస్‌బి పాస్ ద్వారా మొత్తం 6 దర ఖాస్తులు రాగా వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీ లించటం జరిగింది. అన్ని నిబం ధనలకు లోబడి ఉన్న లే అవుట్లను ఆమోదించి నిబంధనల అనుసారం లేని వాటిని కమిటీ ద్వారా అభ్యంత రాలు వ్యక్తం చేస్తూ తిరిగి పంపించారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, విద్యుత్తు, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం ఎలాంటి సౌక ర్యాలు లే అవుట్లో ఉన్నాయో పరిశీలించటం జరిగింది. నిబంధనల ప్రకారం అంతర రోడ్లు, గ్రీనరి, మొక్కలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఓవర్ హెడ్ ట్యాంకులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, డ్రైన్ , సెప్టిక్ ట్యాంక్ , మాస్టర్ ప్లాన్, అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18 రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నయో లేవో పరిశీలించి కమిటీ నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.ఈ సమావేశంలో ఈ ఈ పంచాయతీ రాజ్ మల్లయ్య, రోడ్లు భవనాలు శాఖ ఈ ఈ దేశ్యనాయక్ , ఇరిగేషన్ శాఖ నుండి మధుసూధన్, విద్యుత్ శాఖ నుండి వేణు, టౌన్ ప్లానింగ్ అధికారి బి. వరప్రసాద్, కొత్తకోట తహశీల్దార్ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సినిమా వార్తలు

## సిందీప్ కిషన్ కొత్త మూవీ వైబ్

'ఊరుపేరు భైరవకోన' సినిమాతో ఈ ఏడాది హిట్ కొట్టాడు టాలీవుడ్ హీరో సందీప్ కిషన్. వి.ఐ.ఆనంద్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఫిబ్రవరి 16న విడుదలై రూ.40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాడు సందీప్. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ', మిషన్ ఇంపాసిబుల్' లాంటి సూపర్ హిట్ సినిమాలు తీసిన స్వరుప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో సినిమా చేయబోతున్నాడు. ఈ సినిమాకు వైబ్ అని టైటిల్ పెట్టాగా.. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. వైబ్ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఫ్రెండ్షిప్ బ్యాక్‌గ్రౌండ్‌లో ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. మనం చాలా మందిని కలుస్తాము, కొంతమందిని ,మర్చిపోతాం, కొంతమందిని గుర్తుంచుకుంటాం, కొంతమంది కోసం మాత్రమే పోరాడతాం. కొంతమంది స్నేహితులు మాత్రం నీ కోసం ÷ట్ చేయడానికి రెడీగా ఉంటారు అంటూ ఈ పోస్టర్ కింద మేకర్స్ రాసుకోచ్చారు. ఇక ఈ సినిమాను మళ్ళీరావా, ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ, మసూద.. లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నాడు.



## వేసివి ఆట విడుపు

### విదేశాలకు వెళ్లిన రామ్‌చరణ్


తెలుగు చిత్ర పరిశ్రమకి కూడా వేసవి తాపం బాగా ఎక్కువైంది. అందుకే కథానాయకులు అందరూ ఈ వేసవి తాపం తట్టుకోవటానికి విదేశాలు విశ్రాంతి కోసం వెళుతున్నారు. ఇప్పుడు రామ్ చరణ్ కూడా అదే దారిలో విదేశాలకి తన స్పెషల్ విమానంలో బయలుదేరారు. ఇదే విషయాన్ని అతను తన చిత్రం ద్వారా చెప్పారు. తనకున్న ప్రత్యేక విమానంలో తన సీటుపై తన పెట్ డాగ్ కూర్చుని ఉంటే, రామ్ చరణ్ అదే సీటు అంచున కూర్చొని బయటకి చూస్తున్నారు ఆ చిత్రంలో. 27న పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రామ్ చరణ్ ఆరోజు ఎంతో బిజీగా గడిపారు. అదేరోజు తెల్లవారుజామున తిరుపతి వెళ్లి వేంకటేశ్వరస్వామి సన్నిధిలో కుటుంబంతో సహా దర్శనం చేసుకొని అదే రోజు ఉదయం హైదరాబాదు చేరుకున్నారు. ఇక అక్కడ నుండి అభిమానులు రామ్ చరణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి విచ్చేస్తూనే వున్నారు.అంతకు ముందు రామ్ చరణ్, శంకర్ దర్శకత్వంలో వస్తున్న 'గేమ్ చేంజర్' సినిమా విశాఖపట్నంలో చిత్రీకరణలో పాల్గొన్నారు. ఇలా వరసగా తీరిక లేకుండా పని చేస్తూ ఇప్పుడు చిత్రీకరణకు కొంత విరామం ప్రకటించి విశ్రాంతి కోసమని విదేశాలకి పయనం అయ్యారు. రామ్ చరణ్ థాయిలాండ్ వెళుతున్నట్టుగా తెలిసింది. శంకర్ తో చేస్తున్న 'గేమ్ చేంజర్' సినిమా ఇప్పటికే బాగా ఆలస్యం అయిందని అంటున్నారు. దిల్ రాజు ఈ సినిమాకి నిర్మాత. అయితే రామ్ చరణ్ కొన్ని రోజులు విశ్రాంతి తీసుకొని తిరిగి వచ్చి ఆ సినిమా చిత్రీకరణ పూర్తయ్యేవరకు పాల్గొంటారని తెలిసింది. తరువాత రామ్ చరణ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో చెయ్యవలసిన సినిమా చిత్రీకరణలో పాల్గొంటారు.



## కలియుగం పట్టణంలో నిన్న విడుదల ఒక్కరోజులోనే నిలుపుదల




నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ,ఆయుషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'కలియుగం పట్టణంలో' . కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, దర్శకత్వం రమాకాంత్ రెడ్డి . డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు నిర్మించిన ఈ చిత్రం మార్చి 29న విడుదల అంటూ అధికారికంగా ప్రకటించి.. చెప్పిన తేదీకే సినిమాను విడుదల చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో శుక్రవారం విడుదలై మంచి ప్రశంసలను అందుకున్న ఈ చిత్రాన్ని మేకర్స్ ఆపేశారు. మళ్లీ త్వరలోనే గ్రాండ్‌గా రిలీజ్ చేస్తామని ప్రకటించారు.కారణం ఏంటనేది తెలియలేదు కానీ.. మేకర్సే అధికారికంగా ఈ విషయాన్ని తెలియజేశారు. దీంతో.. ఇలా ఒక్కరోజు థియేటర్లలో ప్రదర్శించబడి.. ఆపేసిన చిత్రంగా ఈ 'కలియుగం పట్టణంలో' రికార్డ్ క్రియేట్ చేసింది. కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ చిత్రాన్ని నిలిపి వేస్తున్నామని.. మళ్లీ ఈ సినిమా రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాతలు అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇక శుక్రవారం థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం.. ఆకట్టుకునే స్క్రీన్‌ప్లే, క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్టులతో ప్రేక్షకులను రంజింపజేసినట్లుగా తెలుస్తోంది. విమర్శకుల నుండి ప్రశంసలు కూడా ఈ మూవీకి వచ్చాయి. విశ్వ కార్తికేయ నటన, ఆయుషి అందం.. నూతన దర్శకుడైనా కూడా రమాకాంత్ రెడ్డి రాసుకున్న కథ, సినిమాను తీసిన విధానంపై ప్రేక్షకులలో పాజిటివ్ స్పందన వినబడింది. మరి మళ్లీ ఈ సినిమా ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందనేది తెలియాలంటే.. మేకర్స్ నుండి ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే.



## హనుమాన్ చిత్రం ఓ అద్భుతం

### ప్రశంసలు కురిపించిన పరుచూరి

### పాలాభైరవి ప్రభావం కనిపించిందని వెల్లడి

ఈ ఏడాది సంక్రాంతి బరిలో విజేతగా నిలిచి అద్భుతమైన వసూళ్లు సాధించిన 'హనుమాన్' చిత్రంపై రచయిత పరుచూరి గోపాలకృష్ణ ప్రశంసలు కురిపించారు. చిత్రంలో పాలాళభైరవి ప్రభావం ఉందని అన్నారు. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా హీరోగా తెరకెక్కిన ఈ సినిమాలో ఓపెనింగ్ సన్నివేశంలోని ట్విస్ట్‌ను చివర్లో చూపించారని.. దాన్ని ఎవరూ ఊహించలేదన్నారు. 'హనుమాన్'ను చక్కగా తెరకెక్కించారు. ఆయన గొప్ప దైవభక్తుడు. అలాంటి ఆయన సాయంతోనే రాముడు.. సీతమ్మను లంక నుంచి విడిపించుకున్నాడు. ఈ సినిమా చూసేటప్పుడు పురాణాలన్నీ మన మనసులో మెదులుతూ ఉంటాయి. ఎన్టీఆర్ హీరోగా వచ్చిన 'పాతాళభైరవి' స్ఫూర్తి ఇందులో కొన్ని పాత్రల్లో కనిపించింది. ఆ సినిమా స్ఫూర్తితో రూపొందించిన హనుమంతుడి కథే 'హనుమాన్'. చిన్న పిల్లాడు పెద్ద విలన్‌లను పడగొట్టినట్లు చూపించడం బాగుండదు కాబట్టి ఆ అబ్బాయికి దైవశక్తి తోడున్నట్లు చూపించారు.

'పాతాళభైరవి' సినిమాను ఎన్టీఆర్‌తో తీయడానికి అందరూ భయపడ్డారు. కానీ, ఇప్పుడు 'హనుమాన్'ను తేజ సజ్జాతో తీసేందుకు ప్రశాంత్‌వర్మ భయపడలేదు. అతడి ధైర్యానికి హ్యాట్సాఫ్. తన స్క్రీన్‌ప్లేపై అంత నమ్మకం పెట్టుకున్నారు. ఓపెనింగ్‌లో హీరోను చిలిపి పనులు చేసే కుర్రాడిలా చూపించడం దర్శకుడి తెలివితేటలకు నిదర్శనం. ఒక సన్నివేశంలో హీరో తన చేతులతో కొండను ఎత్తుతాడు.. అప్పుడు గోవర్ధన గిరి ఎత్తిన శ్రీకృష్ణుడిలా కనిపిస్తాడు. కొండంత బలమున్న ఈ సినిమా కథను కూడా తేజసజ్జా తన భుజాలపై వేసుకున్నాడు. అతడిని ప్రశాంత్ వర్మ విజయంవైపు నడిపించారు. ఈ సినిమా క్రెడిట్స్ ఎక్కువ శాతం దర్శకుడికే వెళ్తాయి. పురాణాల్లోని పాత్రలన్నీ మన మనసుల్లో నిండిపోయాయి. వాటిని మనమంతా విశ్వసిస్తాం. ఆ విశ్వాసమే ప్రశాంత్ వర్మ 'హనుమాన్' తీయడానికి కారణమైంది. ఆయన్ని నమ్మిన నిర్మాతలను కూడా మెచ్చుకోవాలి. సినిమా విజయం అందులోని సన్నివేశాలపై ఆధారపడి ఉంటుంది. ఏ సీన్ తర్వాత ఏది రావాలనేది తెలిసి ఉండాలి. లేదంటే కష్టం. ఇందులోని ఎన్నో సన్నివేశాలను దర్శకుడు తెలివిగా ముగించారు. అక్కాతమ్ముళ్ల అనుబంధం కూడా అద్భుతం. అక్క పాత్రకు ఇచ్చిన ముగింపు నేను ఊహించలేదు. దేవుడి కోసం ఈ కథను చూపిస్తున్నాడు అనుకునే సమయానికి పగ, ప్రతీకారాలను చూపించారు. అలా చూపించడం డైరెక్టర్ తెలివితేటలే. చిన్న హీరోతో పెద్ద కథను నడిపిస్తున్నా అని ఆయన అనుక్షణం గుర్తుపెట్టుకున్నారు. చివరి అరగంట ఉత్కంఠభరితంగా ఉంది. ఈ సినిమా ఇప్పటికే వందల కోట్లు వసూళ్లు చేసింది. దీని గురించి పెద్దగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే అద్భుతమైన సినిమా తీసి నేటి తరాన్ని ఆకర్షించారు' అని దర్శకనిర్మాతలకు శుభాకాంక్షలు తెలిపారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR,Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell :6305539214, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com